**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


## వైఎస్ ఆర్ చిత్రపటానికి నివాళి..



జమ్మికుంట, జూలై 08 ( మన వార్త ప్రతినిధి, ): హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళా నాయకురాలు పాల్గోని వై ఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వై ఎస్ ఆర్ ఆశయాలను కొనసాగిద్దాం అని చెప్పారు.


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 9 జులై 2024 పేజీలు : 4 వేల : రూ.2


### తెలంగాణలో టీడీపీ పునర్నిర్మాణంపై

# చంద్రబాబు ఫోకస్


- ప్రజల్లో టిడిపి పట్ల చెక్కుచెదరని అభిమానం అలాగే ఉంది
- పార్టీ అధ్యక్ష బాధ్యతలను భర్తీ చేసే పనిలో చంద్రబాబు




హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునర్నిర్మాణం పై చంద్రబాబు ఫోకస్ పెట్టారు. 2023 ఎన్నికల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. దీంతో పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ బిఆర్ఎస్ లోకి వెళ్లిపోయారు. అప్పటినుంచి టీటీడీపీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. ఏపీ ఎన్నికలతో బిజీగా ఉండడంతో చంద్రబాబు భర్తీ చేయలేకపోయారు. ఇప్పుడు ఏపీలో పార్టీ అధికారంలో రావడంతో తెలంగాణలో పావులు కదపడం ప్రారంభించారు. నిన్న తెలంగాణ సీఎం రేవంత్ తో ప్రత్యేకంగా భేటీ అయిన చంద్రబాబు విభజన సమస్యలపై చర్చించారు. చర్చలు సానుకూలంగా కొనసాగాయి.గతం మాదిరిగా చంద్రబాబు తెలంగాణ సమాజంలో వ్యతిరేకత తగ్గింది. అందుకే పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి పెట్టారు టిడిపి అధినేత చంద్రబాబుతెలుగుదేశం పార్టీపై ఏపీ ముద్ర వేయడంలో సక్సెస్ అయ్యారు కెసిఆర్. ఆంధ్రా పార్టీగా అభివర్ణిస్తూ దాని మూలాలను తెలంగాణలో దెబ్బతీశారు. టిడిపిలోని నాయకత్వాన్ని, క్యాడర్ ను తీసుకున్నారు. అయితే టిడిపి పట్ల చెక్కుచెదరని అభిమానం కూడా ఉంది. ఇప్పటికీ నాలుగు నుంచి ఐదు శాతం సాలిడ్ ఓటు బ్యాంకు తెలుగుదేశం పార్టీకి ఉంది. గ్రేటర్ హైదరాబాదులో సైతం ఆ పార్టీకి బలం ఉంది. అందుకే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. హైదరాబాద్ తో పాటు ఖమ్మంలో భారీ బహిరంగ సభలు నిర్వహించారు. దీంతో పార్టీ యాక్టివ్ అయ్యింది. కాసాని జ్ఞానేశ్వర్ ను టిడిపిలోకి తీసుకుని నాయకత్వ బాధ్యతలు అప్పగించారు చంద్రబాబు.

### మా చావును చూసుకునేందుకే మేం ఒక

# ప్రభుత్వాన్ని మార్చామా..?



- ఏ చెట్టుకు ఉరి పెట్టుకోవాలి సర్..
- రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ బోరున విలపించిన అభ్యర్థి

హైదరాబాద్ **మన వార్త** : గ్రూవ్-1 మెయిన్స్‌కు 1:100 పిలవాలని నిరుద్యోగులు నోరు పోయేలా మొత్తుకున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించింది. నిరుద్యోగుల డిమాండ్‌ను పక్కకు పెట్టి చివరకు 1:50 పద్ధతిలో మెయిన్స్‌కు ఎంపిక చేసింది టీజీపీఎస్సీ. ఏండ్లకు ఏండ్లు పుస్తకాలతో కుస్తీ పట్టిన అభ్యర్థుల్లో చాలా మంది గ్రూప్-1 మెయిన్స్‌కు దూరమయ్యారు. అలాంటి అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉద్యోగ నియమాకాల్లో ఎలాంటి రూల్స్ మార్చమని చెప్పి, నిరుద్యోగుల సహకారంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు నిరుద్యోగుల కన్నీటికి కారణమైందంటూ బోరున విలపిస్తున్నారు. మా చావును చూసుకునేందుకే మేం ఒక ప్రభుత్వాన్ని మార్చామా..? అని వారికి వారే ప్రశ్నించుకుంటున్నారు. ఇప్పుడు మేం ఏ చెట్టుకు ఉరి పెట్టుకోవాలి అంటూ రేవంత్ సర్కార్‌ను నిలదీస్తున్నారు.

## మహిళలకు మరో శుభవార్త..




**మన వార్త** రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలకు మహిళాశక్తి పథకం కింద పాడి పశువులు, దేశవాళీ కోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు, పాడి ఉత్పత్తులు, సంచార చేపల విక్రయ కేంద్రాలను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.వీటి నిర్వహణకు బ్యాంకులు, స్త్రీనిధి, మండల మహిళా సమాఖ్య ద్వారా రుణం అందజేయనుంది. ఈ మేరకు జిల్లాల వారీగా మహిళా సంఘాల్లో అర్హులైన వారిని ఎంపిక చేయాలని కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్టు తెలుస్తోంది.

# గాంధీభవన్‌లో

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



హైదరాబాద్ **మన వార్త** : గాంధీభవన్‌లో వైఎస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిచారు. పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు అంటేనే గుర్తొచ్చే పేరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వైఎస్ చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజలకు ఇప్పటికీ ఉపయోగపడుతోందని కొనియాడారు. రాహుల్ ప్రధాన ప్రతిపక్షంలో రాణిస్తున్నారని.. ప్రధాని పదవికి అడుగుదూరంలో ఉన్నారన్నారు. రాహుల్‌ను ప్రధానిగా చేయాలని వైఎస్ ఎప్పుడో చెప్పారని గతాన్ని గుర్తు చేశారు. జూలై 8న వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా వైఎస్ చిత్రపటానికి పూలు వేసి సీఎం రేవంత్ నివాళి అర్పించారు. వైఎస్ అప్పట్లో ఉమ్మడి రాష్ట్రానికి పీసీసీ హోదాలో ఉన్నట్లు చెప్పారు. ఇప్పుడు అదే హోదాలో తాను నివాళులు అర్పించడం గర్వంగా ఉందన్నారు. ఆ తరువాత డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు, దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్యే దానం నాగేందర్, కేవీపీ తదితరులు కూడా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రూ.2లక్షల రుణమాఫీ అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయబోమని ధీమాగా చెప్పారు. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేసితీరుతామని భట్టి విక్రమార్క మరోసారి ప్రకటించారు. కాంగ్రెస్‌ను వీడిన నేతలందరినీ తిరిగి ఆహ్వానిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడిన పాతనేతలంతా మళ్లీ పార్టీలోకి తిరిగి రావాలన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భట్టి చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తున్నట్టు చెప్పారు. భట్టి వ్యాఖ్యలను పీసీసీ చీఫ్‌గా సమర్థిస్తున్నానన్న రేవంత్.. కాంగ్రెస్‌ను వీడిన నేతలంతా తిరిగి రావాలని కోరారు. అందరం కలిసి రాహుల్‌ని ప్రధానిని చేసుకుందామంటూ పిలుపునిచ్చారు. పార్టీవీడిన నేతలకు.. వైఎస్ జయంతి వేడుకలే వేదికగా సీఎం, డిప్యూటీ సీఎంలు వెల్‌కమ్ చెప్పారు. అంతా కలిసి పనిచేద్దామంటూ పిలుపునిచ్చారు. ఇప్పటికే ఫిరాయింపులు పీక్స్‌లో కొనసాగుతున్న వేళ.. ఇద్దరు కీలక నేతలు చేసిన ఈ కామెంట్స్ రాష్ట్ర రాజకీయాల్లో కాక పుట్టిస్తున్నాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్ మన వార్త : పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 1లో ఉన్న భారీ నిర్మాణాలను సోమవారం ఉదయం అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మీ కాంగ్రెస్ నాయకులు అమ్మిన, మీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇండ్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏమి ఆశించి ఈరోజు కూలగొట్టించాడో ఒకసారి విచారణ చేయించండి. ప్రజా పాలనలో ప్రజలకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా..? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్ రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తున్న అరాచకాలపై మీరు ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండి. లేదంటే ప్రజలు తిరగబడుతారు. మీ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవు. అని కేటీఆర్ తేల్చిచెప్పారు. అమాయక ప్రజలకు ఈ ప్లాట్లు అమ్మింది కాంగ్రెస్ నాయకుడు రాందాస్ గౌడ్, మరో కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పొరేటర్ అమర్ సింగ్ కుటుంబం. ఈ ప్లాట్లను 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సాయిప్రియ, సత్యనారాయణ పురం కాలనీ ప్లాట్ల యజమానుల సమస్యను శాశ్వతంగా తీర్చాలనే లక్ష్యంతో నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం 118 జీవో పరిధిలో చేర్చి ప్లాట్ ఓనర్స్‌కు మేలు చేయడం జరిగింది. కానీ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం అమాయక ప్లాట్ ఓనర్స్ ఇండ్లను కూల్చివేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కక్షగట్టి చేస్తున్న వేధింపులకు ప్రజలు ముగింపు పలకడం ఖాయం. భవిష్యత్తులో మా బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్లాట్ ఓనర్లను న్యాయం చేయడం జరుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు.


## రోడ్డు విస్తరణ పనులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోకస్.



15 రోజుల్లో కరీంనగర్-జగిత్యాల హైవే విస్తరణ పనులకు టెండర్లు

**మన వార్త** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని హైవే విస్తరణ పనులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా దృష్టి సారించారు.సిటీలోని తన ఆఫీసులో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో సమావేశమయ్యారు. ప్రధానంగా కరీంనగర్‌జగిత్యాల, కరీంనగర్- వరంగల్(ఎన్ హెచ్ 563) రోడ్డు విస్తరణ పనులపై ఫోకస్ పెట్టారు. ఈ రెండు హైవే విస్తరణ పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. దీనిపై కరీంనగర్-జగిత్యాల హైవే విస్తరణ పనులకు సంబంధించి 15 రోజుల్లోపు టెండర్ ప్రారంభం కానుందని అధికారులు తెలిపారు. ప్రధాని మోదీ రూపొందించిన 100 రోజుల ప్రణాళికలో కరీంనగర్ జగిత్యాల హైవే విస్తరణ పనులు అంశం ఉన్న విషయం తెలిసిందే. దీంతో సెప్టెంబర్ లోగా టెండర్ పూర్తి చేసుకొని పనులు ప్రారంభించే అవకాశాలున్నాయన్నారు. మరోవైపు కరీంనగర్-వరంగల్ హైవే విస్తరణ పనులు 37 శాతం పూర్తయ్యాయని, 2025 జులై నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అధికారులు చెప్పారు.గట్టుదుద్దెనపల్లి, చెంజర్లలో భూ సేకరణ విషయంలో కొంత ఇబ్బంది ఏర్పడిందని చెప్పడంతో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతితో బండి సంజయ్ ఫోన్ లో మాట్లాడారు. కరీంనగర్ ఆర్డీవో ను పిలిపించి భూ సేకరణ సమస్యను పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో ఎన్ హెచ్ ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, అధికారులు కృష్ణారెడ్డి, నిర్మాణ సంస్థ ప్రతినిధులు రమేశ్ త్రిపాఠి, కమలేశ్ పాల్గొన్నారు.

## దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి



**వేములవాడ, జూలై 08 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్ ఇప్పపుల అజయ్, నాయకులు కూరగాయల కొమరయ్య కనికరపు రాకేష్, పాత సత్యలక్ష్మి, ముప్పిడి శ్రీనివాస్, నాగుల మహేష్, కోలాకాని రాజు, నాగుల విష్ణు, తోట లహరి, బొజ్జ భారతి, వస్తాది కృష్ణ, కోయల్ కార్ మస్తాన్,అబ్దుల్ రజాక్, పీర్ మహమ్మద్,దండుగుల తిరుపతి తోటరాజు, కొండ శేఖర్, అంబాటి చంద్రశేఖర్, బాబున్, సాయిని అంజయ్య, మర్రిపల్లి రాజు, ఫెరోజ్, భాను వెంకన్న తదితరులు ఉన్నారు.

## అభిమానం చాటుకున్న ఓ నిరుపేద వికలాంగుడు



**వేములవాడ జూలై 08 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ రాజన్న ను దర్శించుకున్న కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చెర్మన్ కనుమల్ల విజయ సీసీ శ్రీ జి. వెంకటరమణ వేములవాడ రాజన్న దర్శనం అనంతరం స్వామి వారి వస్త్రంతో సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం కరీంనగర్ మాజీ జెడ్పి చైర్మన్ కనుమల్ల విజయ సిసి వెంకటరమణ కుటుంబ సభ్యులు రాజన్నను దర్శించుకున్నరూ దర్శనం అనంతరం ప్రోటోకాల్ ఆఫీసులో వికలాంగుడు ఓదెల నరేష్ సీసీ వెంకట రమణకి మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి వస్త్రంతో సన్మానించారు.కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ వేములవాడ రాజన్న ఆలయంలో కరీంనగర్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ సీసీ వెంకట రమణ మీద ప్రేమభిమానంతో వారిని స్వామి వారి వస్త్రంతో సన్మానించారు. వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వికలాంగుడు ఓదెల నరేష్ మనస్ఫూర్తిగా కోరుకున్నాడు.

## సైదాపూర్ మండలంలో మాజీ ముఖ్యమంత్రి జయంతి వేడుకలు



**సైదాపూర్ జులై 8(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** సైదాపూర్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సైదాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రైతు లకు ఉచితంగా కరెంటు అదించాలనీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మొదటి సంతకం చేశారని, పేద ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం రెండు రూపాయలకే బియ్యం అందించారని, రాజశేఖరరెడ్డి పాదయాత్రతో రాష్ట్రంలో ప్రజల కష్టాలు చూసి వారికి మేలు చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రాజశేఖర్ రెడ్డి లేని లోటు తీర్చలేమని దొంత సుధాకర్ అన్నారు . ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, మాజీ మండల అధ్యక్షుడు రవీందర్రావు, జిల్లా అధికార ప్రతినిధి మేకల రవీందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లంకదాసరి మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోగు రమేష్ మాజీ వైస్ ఎంపీపీ కొత్త మల్లారెడ్డి, కొత్త మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మరియు %చీూఖ×% కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాటు కేటాయించాలని వికలాంగురాలు ఆవేదన



**వేములవాడ జూలై 08 ( మన వార్తా ప్రతినిధి)** వికలాంగురాలు అయిన తన ఇంటి పక్కన తన ఇద్దరు కుమారులకు ఫ్లాట్లు కేటాయించాలని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన తునికి గంగవ్వ అనే వృద్ధురాలు సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మిడ్ మానేరు జలాశయంలో తమ గ్రామం ముంపునకు గురి కావడంతో గతంలో తనకు గెజిట్ నెంబర్ 165లో 142 ప్లాట్ వచ్చిందని తెలిపారు. కానీ నా ఇద్దరు కుమారులకు 141 ఫ్లాట్ పక్కపక్కనే ఇవ్వకుండా ఏంబరి పోచయ్య అనే వ్యక్తికి కేటాయించి తన కుమారులకు వేరే చోట ఇవ్వడంతో నా ఆలనా పాలన చూసుకోవడానికి ఇబ్బంది ఏర్పడుతుందని వాపోయింది. అయితే ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని తన ఇంటి పక్కన తన కుమారుడికి ప్లాటు కేటాయించి తమ మధ్య తలెత్తిన వివాదాన్ని సద్దుమణిగించాలని వికలాంగురాలు అయిన గంగవ్వ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను వేడుకుంటుంది.

## ఇంచార్జ్ ఏజీపీ అనిల్ కుమార్ కు సన్మానం



**వేములవాడ జూలై 08 ( మన వార్తా ప్రతినిధి)** వేములవాడ కోర్టు ఇంచార్జ్ ఏజిపిగా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది పొత్తూరు అనిల్ కుమార్ ను నియమిస్తూ ఈనెల 5న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఏజిపి పొత్తూరు అనిల్ కుమార్ ను బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, మాజీ అధ్యక్షులు వేముల సుధాకర్ రెడ్డి, న్యాయవాదులు రేగుల దేవేందర్, గడ్డం సత్యనారాయణరెడ్డి, నక్క దివాకర్, బొడ్డు ప్రశాంత్ కుమార్, బొజ్జ మహేందర్, బొజ్జ నరేష్, గుజ్జే మనోహర్ ఉన్నారు.

## పిన్నింటి హనుమాండ్లును సత్కరించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



**వేములవాడ జూలై 08 ( మన వార్త ప్రతినిధి)** కరీంనగర్ ఫిలింభవన్ నందు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీ.వీ. నర్సింహారావు జయంతి ఉత్సవాలు 2024 కార్యక్రమంలో భాగంగా పలు సేవాకార్యక్రమాలు చేసిన వారిని సత్కరించి అవార్డులు ప్రధానం చేయడం జరిగిందని, దీనిలో ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహానికి పుట్టింటి కట్నంలా పట్టుచీర, పుస్తెలు మట్టెలు అందించిన వేములవాడ పట్టణానికి చెందిన పిన్నింటి హనుమాండ్లు కి కూడా తెలుగు వెలుగు జాతీయ అవార్డు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు.అవార్డు అందుకున్న హనుమాండ్లు మాట్లాడుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేసే అన్నదాన, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నేను కూడా ఈ ట్రస్టులో ఒక సభ్యుడిగా ఉండడం నా అదృష్టం అని, నా వంతు కూడా ట్రస్టుకు సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని నన్ను సన్మానించిన ట్రస్టు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 75 వ జయంతి వేడుకలు



**సిద్దిపేట ,జూలై 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)**ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 75 వ జయంతి సందర్భంగా గజ్వేల్ నియోజక వర్గంలో ములుగు మండలం వంటిమామిడి మార్కెట్ యార్డు వద్ద గల రాజశేఖర రెడ్డి విగ్రహానికి తెలంగాణ పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో పూల మాల వేసి ఆ మహనీయుడిని నివాళులు అర్పించి,ఆ మహనీయుడి సేవలను కొనియాడడం జరిగింది .ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కార్యదర్శి నాయిని యాదగిరి , ములుగు మండల అధ్యక్షులు గంగిషెట్టి శ్రీనివాస్ గుప్త, గజ్వేల్ మండల అధ్యక్షులు మద్దూరి మల్లారెడ్డి, గోపాలరావు పంతులు, తీగుల్ తాజా,మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, ములుగు మండల సీనియర్ నాయకులు గామిడి భూపాల్ రెడ్డి, భద్రయ్య యాదవ్,యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే కృపానందం,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు సింగం రాజు యాదవ్,నాయిని తిరుపతి,బాలయ్య రాజు గౌడ్, బునారి రాజు, శ్రీనివాస్, నర్సింలు, నర్సింహ రెడ్డి, షేర్ల భాస్కర్ . బోయిని రామచంద్రం . గజ్వేల్ రామచంద్ర రెడ్డి. తదితరులు పాల్గోన్నారు

## సిరిసిల్లలో మున్నూరుకాపు సంఘ కళ్యాణ మండపం అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**వేములవాడ, జూలై 08 (మన వార్త ప్రతినిధి ):** రాజకీయ విమర్శలు, ఆరోపణలను పక్కనపెట్టి అభివృద్ధిపైనే ఫోకస్ చేద్దాం. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధ్యం. ఈ విషయం కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత నేను తీసుకునేందుకు సిద్ధం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్నూరుకాపు సంఘ కళ్యాణ మండపానికి విచ్చేసి రూ.10 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కళ్యాణ మండపం ఆవరణలో మొక్క నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ ను సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.మున్నూరుకాపు సంఘం పెద్దల ప్రతిపాదన మేరకు కంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరిస్తా.రెండోసారి ఎంపీగా అత్యదిక మెజారిటీతో గెలిపించడంలో సిరిసిల్ల జిల్లా ప్రజల భాగస్వామ్యం ఉంది. రెండోసారి గెలవడంవల్లే మోదీ కేబినెట్ లో చోటు దక్కింది. జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా. కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్యం, రవాణా, జాతీయ రహదారులు, రైల్వేశాఖలతోపాటు సంక్షేమ రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఆయా రంగాల నుండి నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా.కానీ ఒక్కటి గుర్తుంచుకోవాలి. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధ్యం. ఈ విషయం కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత నేను తీసుకునేందుకు సిద్ధం. అందరూ సహకరించాలని కోరుతున్నా.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**గంభీరావుపేట,జులై 8 (మన వార్త ప్రతినిధి )**గంభీరావుపేట పట్టన అధ్యక్షులు పాపగారి రాజు అద్వార్యములో స్వర్గీయ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి కేకు కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్లు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి రెండు రాష్ట్రాల ప్రజల పక్షాన నిలబడి అలుపెరుగని బాటసారిగా పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలను గుర్తించి ఎన్నో ఉన్నత పదవులు చేపట్టి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి ప్రాధాన్యత రైతుల రుణా మాఫీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సేవలు అందించారు. రెండు రాష్ట్రాల ప్రజల గుండెల్లో ఎప్పటికీ గుర్తుండి ఉంటారని కొనియాడారు.ములుగు జిల్లా ఆదివాసుల గిరిజనుల కోసం అనుక్షణం వారి యోగక్షేమాలు కోసం కృషి చేస్తున్న మన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది,ఇట్టి కారిక్రమానికి ముఖ్య అతిథిగా పర్శ హన్మడ్లు జిల్లా నాయకులు కొమిరిశెట్ట తిరుపతి ,రాంచెంద్రారెడ్డి గారు,పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, సీనియర్ నాయకులు మాజీ MPTC పర్శరాములు,లచ్చన్న, ఓరుగంటి నర్సయ్య, జంగం రాజులు, సోషల్ మీడియా గౌరీ శంకర్,ఎడబోయన ప్రభాకర్,శ్రగాధ అంజయ్య,కాస శ్రీనివాస్, గంగి స్వామి, భాస్కర్,లక్కం బాబు,బొల్ల మల్లేశం, కిషన్ గౌడ్, రాజిరెడ్డి సత్యం, పార్టీ యువజన దేశెట్టి శేఖర్,లక్కం నాంపల్లి, బంగ్లా రాజు,గుడికాడి, కుమార్,ఎర్ర నర్సయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు,

## పోలీసుల అదుపులో సికాస వ్యవస్థాపక కమిటీ సభ్యుడు మహమ్మద్ హుస్సేన్ ..




**-హుస్సేన్ ( రమాకాంత్) అరెస్ట్ పట్టణంలో కలకలం...**

**-బందువుల ఆందోళన...**

**కరీంనగర్ , జూలై 08(మన వార్త ప్రతినిధి )**కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన మాజీ మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు, సికాస వ్యవస్థాపక కమిటీ సభ్యుడు మహమ్మద్ హుస్సేన్ రియాజ్ అలియాస్ సుధాకర్, రమాకాంత్ ను సోమవారం తెల్లవారు జామున ఆయన నివాసంలో పోలీస్ లు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన పట్టణములో కలకలం రేపింది.గత 30సంవత్సరాలుగా సుదీర్ఘంగా ఉద్యమంలో ఆయన పనిచేశారు. 2009లో జార?ండ్ రాష్ట్రంలో హుస్సేన్ అరెస్ట్ అయ్యాడు. 12సంవత్సరాలు జైలు జీవితం గడిపాడు. అనారోగ్య కారణాలతో 2013లో బెయిల్ పై విడుదల అయ్యాడు.గత 11 సంవత్సరాలుగా సాధారణ జీవితం గడుపుతున్నాడు. కొంత కాలంగా బిపి, షుగర్ వ్యాధితో అవస్థ పడుతున్నాడు. కంటి వ్యాధితో బాధ పడుతున్నాడు. ఇటీవల ఆసుపత్రికి వెళ్తే షుగర్ తగ్గిన తర్వాత కంటి ఆపరేషన్ చేస్తామని వైద్యులు చెప్పారని హుస్సేన్ బంధువులు తెలిపారు.రెండు రోజుల క్రితం ఇద్దరు వ్యక్తులు హుస్సేన్ అలియాస్ రమాకాంత్ఇంటికి వచ్చి పోలీసులమని చెప్పి మాట్లాడి వెళ్లినట్లు కుటుంబీకులు తెలిపారు. సోమవారం తెల్లవారు జామున టాటా సుమో వాహనంలో సివిల్ డ్రెస్ లో వచ్చిన పోలీసులు హుస్సేన్ భుజాలపై చెయ్యి వేసి దౌర్జన్యంగా తోసుకుంటూ తీసుకు వెళ్లారని, ఫోన్ స్విచ్ ఆఫ్ చేసారని, అస్వస్థతో ఉన్న హుస్సేన్ ను అలా తీసుకు వెళ్ళడం ఏమిటని బంధువులు ఆందోళన చెందుతున్నారు. లోకి తీసుకొని మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ తరలించినట్లు కానిస్టేబుల్ ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు దీంతో అతని బంధువులు రామకృష్ణాపూర్ కు తరలివెళ్లారు.

## సహాయ మంత్రిని కలిసిన శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయం కమిటీ..



**జమ్మికుంట, జూలై 08( మన వార్త ప్రతినిధి):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయ కమిటీ కలసి విద్యాలయ అబివృద్ధికి సహకరించాలని కోరారు. సహాయ మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించారు.జమ్మికుంట పట్టణంలోని కేశవపురంలో గల శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయం గత 47 సంవత్సరాలుగా విలువలతో కూడుకున్న విద్యను విద్యార్థులు అందిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ,విద్యార్థులకు శారీరకంగా,మానసికంగా ధైర్యాన్ని అందిస్తూ, దేశ సంరక్షణకై శిక్షణ ఇస్తున్న ఎంతోమంది విద్యార్థులను మేధావులుగా తీర్చి దిద్దిన శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయం అని చెప్పారు. అలాంటి సంస్థకు తక్షణమే “సోలార్ ప్లాంట్” ఏర్పాటుకు కృషి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తేల రాజమౌళి, ప్రబంధకారిణి అధ్యక్షులు ముక్క జితేందర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఆకుల రాజయ్య, ప్రధాన ఆచార్యులు పొలసాని సుధాకర్ రావు, శ్రీ సరస్వతి శిశు మందిర్ సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, మరియు సంపెల్లి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత..



**జమ్మికుంట, జూలై 08( మన వార్త ప్రతినిధి):** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ వరగంటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ సదయ్య హోంగార్డ్ రవీందర్, విజేందర్ లు బిజిగిరి షరీఫ్ గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆటో ట్రాలీలో 38.90 కిలోల పీ డీ ఎస్ బియ్యం బస్తాలను జమ్మికుంట పట్టణం మోత్కులగూడెంకు చెందిన తూర్పాటి సాయిలు ఆదేశాల మేరకు మేకమల్ల స్వర్ణాకర్ బిజిగిరి షరీఫ్ గ్రామంలో పి డీ ఎస్ బియ్యం బస్తాలను ట్రాలీలో నింపుకొని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని పంచనామా నిర్వహించి ట్రాలి తో సహా నేరస్తులను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## జర్నలిస్ట్ విష్ణు దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి, ప్రణవ్ ..



**జమ్మికుంట, జూలై 08( మన వార్త ప్రతినిధి):** పి.సి.సి.మెంబర్ పత్తి కృష్ణా రెడ్డి సోదరుడు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పత్తి విష్ణువర్ధన్ రెడ్డి దశదిన కర్మకు మానకొండూరు కాంగ్రెస్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సోమవారం రోజున జమ్మికుంట లో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు.జర్నలిస్టు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి దశదినకర్మలను పి.సి.సి.మెంబర్ పత్తి కృష్ణా రెడ్డి నిర్వహించగా, ఈ కార్యక్రమానికి కవ్వంపల్లి సత్యనారాయణ. వోడితల ప్రణవ్ లు కాంగ్రెస్ నాయకులు కార్యర్తలతో కలిసి విష్ణు వర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభతిని తెలిపారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాలు నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## గోవిందు కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం మండల నాయకుడు



**భద్రాద్రి కొత్తకూడెం 08(మన వార్త ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్ల సుజాతనగర్ మండలం సిపిఎం మండల నాయకుడు బచ్చలకూరి శ్రీను తమ్ముడు గోవిందు అనారోగ్యం చనిపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాన ఐలయ్య జరిగిన సంఘటనగురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాసాని మాట్లాడుతూ గోవిందు మరణం ఎంతో బాధాకరమని గోవిందు రోజువారి పని చేసుకుని జీవనం సాగించే వారిని గోవింద్ మరణం ఆ కుటుంబాన్ని విషాదంలో ముంచింది గోవింద్ మరణం ప్రభుత్వం దృష్టికి వెళ్తానని గోవిందు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కున్సోధర్మ వీర రమేష్ కొండే కృష్ణ కాట్రాల్ తిరుపతి రాజు మరియు ఇతర గద్ద సిపిఎం పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది

## ప్రభుత్వం నిషేధించిన 50 వేల రూపాయల విలువ గల గుట్కాలు స్వాధీనం



**సిద్దిపేట జిల్లా వర్గల్ జులై 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు, విలువ 50,000 పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు గౌరారం పోలీసులు వివరాలు ఇలా గౌరారం గ్రామంలో దేశపతి మహేష్ కుమార్ కిరాణా షాపులో షాపు యజమాని దేశపతి మహేష్ తండ్రి రాములు నివాసం గౌరారం అతను ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు కలిగి ఉన్నాడని నామ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది గౌరారం పోలీసులు కలసి వెళ్లి షాపులో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు కాటన్ బాక్సులలో ప్యాక్ చేసి ఉన్నవి మొత్తం గుట్కా ప్యాకెట్ల విలువ 50,000/- గలవి పట్టుకున్నారు.గౌరారం పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## మందమరిలో గంజాయి విక్రయాలను అరికట్టండి



**-మహిళా కాంగ్రెస్ నాయకురాలు వినతి.**

**మంచిర్యాల్ జూలై 08 (మన వార్త ప్రతినిధి)** మందమరి పట్టణంలోని మూడో జోన్ కేకే పై బంగ్లాస్ ఏరియా ఊరు రామకృష్ణాపూర్ రోడ్డులో ఏదేచ్ఛగా గంజాయి కల్తీసారా విక్రయాలు జరుగుతున్నాయని దీనిని అరికట్టాలని కోరుతూ బెల్లంపల్లి ఎక్సైజ్ సీఐ ఇంద్ర ప్రసాద్ కు సోమవారం మహిళా కాంగ్రెస్ నాయకురాలు బి సరిత వినతి పత్రం సమర్పించారు. బెల్లంపల్లిలోని ఎక్సైజ్ కార్యానికి వెళ్లి గంజాయి కల్తీసారా సేవించడం వల్ల జరుగుతున్నటువంటి అనర్థాలు అసాంఘిక కార్యకలాపాలను సిఐ కి వివరించారు. గత కొద్ది నెలలుగా ఏదేచ్ఛగా రోడ్డు పక్కనే ఈ విక్రయాలు జరుగుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని తెలిపారు. గంజాయి కి యువత బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అదేవిధంగా రోజు కూలీలు కల్తీస్తారా సేవించి అనారోగ్యంబారిన పడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బెల్ట్ షాపులతో పాటు గంజాయి విక్రయిస్తున్నటువంటి ప్రాంతాలలో తాము విక్రయించే వారిని నిలదీశామని తెలిపారు. ఫలితంగా వారు ఫిర్యా చేస్తే తమపై పోలీసు కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. అర్ధరాత్రి ఆరోడు గుండా ఎవరైనా వెళ్లాలంటే భయంతో వణికిపోతున్నారని గంజాయి సేవించినవారు ఏమి చేస్తారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఇప్పటికైనా తమరు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. లేనట్లయితే మహిళలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దాసరి సుమత శ్రీలత లు పాల్గొన్నారు.

## ఎంపీపీ, జెడ్పిటీసీ,ఎంపిటీసీలకు ఆత్మీయ వీడ్కోలు,సన్మానం



**శంకరపట్నం,జూలై 08(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి అధ్యక్షతన ఇటీవల పదవి విరమణ పొందిన ఎంపిపీ,జెడ్పిటీసీ,ఎంపిటీసీ సభ్యులకు సోమవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.వారిని శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ ఉమ్మెంత్తల సరోజన మాట్లాడారు. ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చి ఐదు సంవత్సరాలుగా ఎంపీపీ, జడ్పిటిసి పదవుల్లో కొనసాగి గ్రామాల అభివృద్ధి, ప్రజలకు సమర్థవంతమైన పాలన సేవలు అందించామన్నారు. వాళ్లకు సహకరించిన మండల అధికారులకు,అన్ని గ్రామాల సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,ఎంపీవో బషీరోద్దీన్, సూపరిండెంట్ శ్రీధర్ గౌడ్, ఏపీవో శారద, పంచాయతీరాజ్ ఏఈ తిరుపతి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మొగిలయ్య,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపిటీసీలు పాల్గొన్నారు.

# మన వార్తకు స్పందన..




**-రహదారిని పరిశీలించిన అధికారులు..**

**-తొలగిపోనున్న ప్రజల కష్టాలు.**



**భద్రాద్రి కొత్తకూడెం 08(మన వార్త ప్రతినిధిఫాల్గుణ)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం రాగాపురం నుండి సుజాతనగర్ గ్రామాల నడుమ రహదారి చెత్తాచెదారంతో అధ్వానంగా తయారై మురికి నీరు సమీప వాగులు చేరుతూ కలుషితమవుతుందని ఈనెల ఒకటిన మన వార్త పత్రికలో వచ్చిన ప్రచురణకు అధికారులు స్పందించి సోమవారం రహదారినీ పరిశీలించారు. రహదారికి త్వరలోనే సరిహద్దులు నిర్వహించి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.అదేవిదంగా మురికినీరు సమీప వాగులో కలసి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈసందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య మాట్లాడుతూ గతంలో గొల్లగూడెం నుండి రాగాపురం వెళ్లడానికి ఈ రహదారి ఉపయోగకరంగా ఉండేదని తెలిపారు. కాలక్రమేనా చెత్తాచెదారం,పిచ్చి మొక్కలు పెరిగి ప్రజలు నడవాడని ఇబ్బందిగా తయారైందని చెప్పారు.దీనిని అధికారులు పరిశీలించి పనులు చేపడుతామని చెప్పడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.త్వరలోనే ఇరు గ్రామ కష్టాలు తొలగిపోనున్నాయని చెప్పారు.ఈకార్యక్రమంలో అధికారులు సర్వేయర్ వినోద్ చైన్ మెన్ షరీఫ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలి




**గజ్వేల్ జూలై 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)** భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణ మండల కేంద్రంలో గజ్వేల్ ఎమ్మార్వో శ్రావణ్ గజ్వేల్ పట్టణ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సంగెం కరుణాకర్ పంజా బాలు వారి ఆధ్వర్యంలో గజ్వేల్ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది , సంగెం కరుణాకర్ పంజా బాలు సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మార్కంటి ఏగొండ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ఆరు మాసాలు గడుస్తున్న రెండు లక్షల రుణమాఫీ చేయలేదు కాలయాపన పేరుతో రైతులను మోసం చేస్తూ రైతు యొక్క ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయడం లేదు తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోకి కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్ రబీ కలుపుకొని 15వేల రూపాయల ఆర్థిక తోడ్పాటును అందించాలి కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి 15000 రూపాయలు ఆర్థిక సహకారం అందించాలి వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి 12000 సంవత్సరం కి వెంటనే అమలు చేయాలి తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజన ను వెంటనే అమలు చేయాలి ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం కో కన్వీనర్లు ఎలుకంటి సురేష్ బండారు మహేష్ సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్ గజ్వేల్ మండల పట్టణ అధ్యక్షులు మనోహర్ పంజాల అశోక్, సిద్దిపేట జిల్ల ఓబీసీ మోర్చాలి లిఉపాధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా పట్టణ జనరల్ సెక్రెటరీ మలేష్ యాదవ్ ఆర్ అండర్ కాలనీ , గజవెల్ పట్టణ సెక్రెటరీ కోన్నే రాజశేఖర్ రెడ్డి గజ్వేల్ పట్టణ మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, లక్ష్మ నరసింహారెడ్డి నాయని సందీప్, అరవిందు హిమగిరి బిజెపి నాయకులు నాగు ముదిరాజ్ గజ్వేల్ పట్టణ కార్యదర్శి సింగారం కృష్ణ గౌడ్ గజ్వేల్ పట్టణ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గుంటుకు రమేష్, తుప్పతి నరేష్ కురుమ పూర్ర నర్సింలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## మాజి ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ జయంతి..



**జమ్మికుంట, జూలై 08( మన వార్త ప్రతినిధి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్బంగా కాంగ్రెస్ పార్టీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య పార్టి శ్రేణులతో కలిసి జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో వై ఎస్ ఆర్ చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం రుణమాఫీ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివేంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల వైద్య కర్చులకోసం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అందిస్తున్న 2 లక్షలు 5 లక్షల వరకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. త్వరలో రైతు రుణమాఫీ కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ మాఫీ చేయడం జరుగుతని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రేఖాగౌడ్ కు సన్మానం



**గజ్వేల్ జులై 8(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గౌడ సంఘం మోకు దెబ్బ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన బాలగోని రేఖా గౌడ్ ను సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని రేఖా గౌడ్ నివాసంలో మహిళా నాయకురాలు కంకణాల నిర్మల ఆధ్వర్యంలో రేఖ గౌడ్ కు శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ మహిళలు.అన్ని రంగాల్లో రాణించాలని అందులో భాగంగా మా ఆత్మీయురాలు రేఖా గౌడ్ కు ఉన్నత పదవి లభించిన సందర్భంగా చిరు సన్మానం చేసి అభినందనలు తెలపడం జరిగిందని అన్నారు అనంతరం రేఖా గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు గౌడ సంఘం మోకు దెబ్బ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు అలాగే గౌడ సమాజం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని గౌడ సమాజం సంఘటితంతోనే మన హక్కులు సాధించడం సాధ్యం అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తుమ్మ మధు, గుర్రం గణేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## మిత్ర మండలి పరస్పర పరపతి సహకార సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక



**కమలాపూర్ జులై 8(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన మిత్రమండలి పరస్పర పరపతి సహకార సంఘసమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇందులో 50 మంది సభ్యులు చేరడం జరిగింది .ఈ సందర్బంగా సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకున్నారు అధ్యక్షుడిగా డా.గుండారపు చరణ్ పటేల్ ప్రధాన కార్యదర్శిగా డా మౌటం కుమారస్వామి ఉపాధ్యక్షునిగా బొల్లం రాజిరెడ్డి కార్యదర్శి గా దూడ శ్రీకాంత్ కోశాధికారి గా విద్యా సాగర్ ఎన్నికైనారు ఈ సందర్బంగా నూతన అధ్యక్షుడు చరణ్ పటేల్ మాట్లాడుతూ ఒక్కరి కోసం అందరు - అందరి కోసం ఒక్కరు అనే సహకార సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకొని ఈ సంఘాన్ని ఏర్పాటు చేసుకోవటం జరిగింది అని సభ్యుల కష్ట నష్టాలో ఒకరికి ఒకరు తోడు ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ మాట్ల రవీందర్ మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండ సామజికంగా ఆర్థికంగా సహకారం ఆందిపుచ్చుకోవటమే ఈ సంఘ ఏర్పాటు ఉదేశ్యం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో సభ్యులు మాట్ల రవీందర్ దర్మల సదానందం వొళ్ళాల శ్రీనివాస్ గొట్టె రవి నారాయణ రెడ్డి కొండపాక మనీష్ పాక అశోక్ తదితరులు పాల్గొన్నారు

## పసుపు ఎరుపు కార్డుల వేధింపులను మానుకోవాలి



**మంచిర్యాల్ జూలై 08 (మన వార్త ప్రతినిధి)** కార్మికులకు పసుపు రంగు పేరిట వ్యక్తిగత చరవాణిలకు సమాచారం పంపుతూ ఆందోళనకు గురి చేయడం యాజమాన్యానికి సరికాదని వెంటనే ఈ విధానాన్ని మానుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిట్ కమిటీ ఆధ్వర్యంలో కాసిపేట-2 గని మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగినది. ఇలాంటి మెసేజ్లు పంపడం వలన కార్మికుడు ఆందోళనకు గురికావాల్సి వస్తుందని వారి కుటుంబం దృష్టిలో ఏదో తప్పు చేసిన బాధతో సరిగ్గా విధులు నిర్వహించ లేడని అంతేకాకుండా ఈ మెసేజ్ లు పంపి భవిష్యత్తులో విధుల నుంచి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారేమోనన్న అనుమానం కలుగుతుందని అన్నారు. ఇప్పటికే సూపర్వైజర్ల కొరత వలన వారు ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నందున వారు సైతం మరింత మనోవేదనకు గురై విధులకు గైర్హాజరు పెరిగే ప్రమాదం ఉన్నందున యాజమాన్యం పునరాలోచించుకొని ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని అన్నారు. కార్మికులకు కార్డులను పంపుతున్న యాజమాన్యం రక్షణ పరికరాలను సమయానికి ఇవ్వడం లేదని వేసవికాలంలో ఇవ్వాల్సిన మజ్జిగ ప్యాకెట్లు, చలికాలంలో ఇవ్వాల్సిన గరం కోట్లు, సమయానికి ఇచ్చే బూట్లు, టూల్స్ ఇవ్వనందుకు ఎవరికి కార్డులు ఇవ్వాలని, మరోవైపు సరైన పని స్థలాల్లో సరైన పరిస్థితులు కల్పించని అధికారుల తప్పిదాల వలన ప్రమాదాలు జరిగినప్పుడు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మల్లీ రాజేందర్ తో పాటు పిట్ సెక్రటరీ బుద్ధ సురేష్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ డి సురేష్ కె రమేష్ విద్యాసాగర్ శివరాజ్ కుమార్ ప్రశాంత్ అనిల్ నాగరాజు హనుమంతు సూరజ్లు పాల్గొన్నారు.

## కన్న కొడుకుని చంపిన తండ్రి



**మంచిర్యాల్ జులై 08 ( మన వార్త ప్రతినిధి)** తాళ్ల గురిజాల పిఎస్ ఏరియాలో ఆకనపల్లి గ్రామంలో నివాసముంటున్న దేవ మారాలు తండ్రి .బీరయ్య వయసు 50 సంవత్సరాలు కులం కుర్మా వృత్తి వ్యవసాయం నివాసం ఆకినపల్లి కి ఇద్దరు కుమారులు కలరు అతనికి 21/2ఎకరాల వ్యవసాయ భూమి కలదు అట్టి భూమిని తన పెద్ద కుమారుడైన దేవా వినోద్ ఆస్తి పంచి ఇవ్వాలని గత నెల రోజుల నుండి తండ్రితో గొడవపడుతున్నాడు అదే క్రమంలో ఈరోజు అనగా తేదీ.08/07/2024 రోజున ఉదయం 07:00గం.లకు వినోద్ తన తండ్రి మరాలు తో ఆస్తి పంపకాలు చేయమని గొడవ చేసినాడు దానికి తండ్రి మరాలు ఆస్తి పంచడానికి పెద్దమనుషులను తీసుకువస్తానని బయటకు వెళ్లి తిరిగి 9 గంటలకు వచ్చి వినోద్ తో పెద్ద మనుషులు ఈరోజు మధ్యాహ్నం వస్తారని చెప్పినాడు మరల ఇదే విషయం లో 10:30 గంటలకు వినోద్ తన తండ్రితో ఆస్తిపంచమని గొడవపడినాడు తరువాత కొంచెం సేపటికి వినోద్ ఇంట్లో మంచం పై పడుకొని ఉన్నది తండ్రి మరాలు చూసి ఇదే అదును అని వినోద్ ను చంపాలనే ఉద్దేశంతో దొడ్డిలో ఉన్న పారను తీసుకొని ఇంట్లోకి వచ్చి మంచంపై పడుకొని ఉన్న వినోదు తలపై పారతో గట్టిగా కొట్టినాడు వినోదు అరువగా తన తల్లి అయిన దేవ బీరక్క లోపలికి వెళ్లి చూడగా వినోద్ కు రక్తం కారుతున్నాను ఏమైనాదని తన భర్త మారాలు ను అడగగా వినోద్ను పారతో తలపై నేనే కొట్టినానని చెప్పినాడు వెంటనే వినోద్ ను ఆటోలో తీసుకోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా డాక్టర్ గారు పరీక్షించి చనిపోయినాడు అని తెలిపినారు ఇట్టి విషయం పై వినోద్ తల్లి అయిన దేవ బీరక్క భర్త. మరాలు వ. 45 సంవత్సరాలు కులం. కుర్మా నివాసం ఆకెనపల్లి గారు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి బెల్లంపల్లి రూలర్ సిఐ అబ్జలోద్దీన్ సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టినరు.

## ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**శంకరపట్నం,జూలై 08(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన ఎం విజయ్ కుమార్ హైదరాబాదులో చికిత్స పొందుతుండగా ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ 2,50,000 రూ,,ఎల్ ఓ సి మంజూరుచేయగా..ఎల్ ఓ సి, పత్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం రవీందర్, ఉపాధ్యక్షులు పవన్ కుమార్ హరీష్,అడితం కుమార్, మోరే పోచయ్య,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి



**గంభీరావుపేట,జులై 8 (మన వార్త ప్రతినిధి )** స్థానికులు వివరాలు ప్రకారం మండలంలోని నరమాల గ్రామానికి చెందిన దండుగుల శ్రీనివాస్(45) అనే వ్యక్తి మంగళవారం పొలం పనులు చేస్తున్నాడు గ్రామంలో పని ఉందంటూ ట్రాక్టర్ తీసుకొని వెళుతుండగా అదుపుతప్పి బోల్తా కొట్టింది ఈ ప్రమాదంలో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకుంటున్నారు.

### వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపి యగ్గని శ్రీనివాస్...



**కరీంనగర్, జులై8( మన వార్త ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఒక ప్రకటనలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెరిక పురగిరి క్షత్రియ మాజీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి యగ్గని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైనటువంటి ముత్తినేని వీరయ్య పెరిక పురగిరి క్షత్రియ ముద్దుబిడ్డకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రానున్న కాలంలో ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

## జీఎం ఆఫీసుల ముందు ఐక్యంగా జరిగే ధర్నాను విజయవంతం చేయండి



**మంచిర్యాల్ జూలై 08 (మన వార్త ప్రతినిధి)** కాసిపేట 2 గనిలో %ూ×ుఖజ, జ×ుఖ% నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ జెఏసి ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయాల మేరకు జరుగుతున్న ఆందోళన కార్యక్రమాలలో యూనియన్ల కతీతంగా కార్మికులు పాలుపంచుకొని మద్దతు తెలిపాలని హాజరైన నాయకులు తెలిపారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్ మాట్లాడుతూ కొన్ని యూనియన్లు ఐక్య ఉద్యమాలకు రాకుండా ఒంటరిగా చేస్తున్నారని ఇది సరైన విధానం కాదని అన్ని యూనియన్లు ఏకతాటిపైకి వచ్చి కార్మికులకు అవగాహన కల్పిస్తూ పలు నిరసనలు ఆందోళన కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిలో వాటాదారులుగా ఉంటూ లాభాల్లో డివిడెండ్లు తీసుకుంటూ కొత్త గనులు కేటాయించకుండా వేలంపాటల వైపు ప్రోత్సహించడం సరైన విధానం కాదని ప్రభుత్వం తనవంతు బాధ్యతగా కొత్త గనులు కేటాయించి సింగరేణికి భవిష్యత్తు ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న బొగ్గు గనుల జీవితకాలం 15-20 సంవత్సరాల మించి ఉండదని, కొత్త గనులు రాకపోతే సింగరేణి భవిష్యత్తు ఏమిటని అన్నారు. పెద్ద సంఖ్యలో యువకులు చేరుతున్నందున భవిష్యత్తులో కొత్త గనులు రాకపోతే వారిని బలవంతంగా సంస్థ నుండి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తారని కావున సంస్థ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్క కార్మికుడు తన వంతు బాధ్యతగా పోరాటాలు ఆందోళనలో పాలుపంచుకొని కేంద్ర ప్రభుత్వానికి నిరసన సెగలు తగిలేలా చూడాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని పార్టీల, యూనియన్ల నాయకులను కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్లేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్, %ూ×ుఖజ% పిట్ సెక్రటరీ గొల్ల.శ్రీనివాస్, %జ×ుఖ% పిట్ సెక్రటరీ బుద్ధ సురేష్ ధనిశెట్టి సురేష్, కె.రమేష్, విద్యాసాగర్, హనుమంతు, శివ,ప్రశాంత్, రాజ్ కుమార్,అనిల్,నాగరాజు, సూరజ్, రాజ్ కొమురయ్య, బాస్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

### అమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**అమీన్ పూర్, జులై 8(మన వార్త ప్రతినిధి డి.రాము):** నేడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా అమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో బీరంగూడ కమాన్ వద్ద ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతస్థానాన్ని పొందిన, ప్రజల నాయకుడు కాంగ్రెస్ పార్టీ ముదుబిడ్డ స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువనీయమని అతడు ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచే ఉన్నాడని ఆయన మొదలు పెట్టిన సంక్షేమ పథకాలు ఎన్నో నేడు కొనసాగుతున్నాయని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ఆయన ప్రవేశపెట్టినవే అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మున్న, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, మున్సిపల్ జనరల్ సెక్రటరీ లు రమేష్ , మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్, సతీష్, ఎల్లయ్య, ఈశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంత్, మల్లేష్ యాదవ్, వెంకట్, సుక్కారెడ్డి,భిక్షపతి, రామచందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి,కృష్ణ , అప్ప రావు, గోపాల్ రెడ్డి,శ్రీకాంత్రెడ్డి,సురేష్,మల్లేష్,గోవిందు,నగేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ అభిమానులు పాల్గొన్నారు.

### సుజాతనగర్ మండల కేంద్రంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 8 (మనవార్త ప్రతినిధి ఫాల్గుణ)** సుజాతనగర్ మండల కేంద్రంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి.. తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారు. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని ఆ కష్టాలనే సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతోమంది అభిమానాన్ని సంపాదించుకున్నారు.. ప్రజలకు గుండె చప్పుడు అయ్యారు. పథకాల విషయానికి వస్తే ఆరోగ్య శ్రీ నుంచి 108 వరకు.. ఫీజ్ రీయింబర్స్ మెంట్ నుంచి రుణమాఫీ వరకు ఇలా చెప్పుకుంటే పోతే చాలా పథకాలే ఉన్నాయి. ఆ మహానాయకుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి..ఆ అద్భుతమైన పథకాలను ఓసారి గుర్తు చేసుకుంటు ఆయన్ను కూడా స్మరించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ తిరుపతి రెడ్డి గారు కందుల సుధాకర రెడ్డి కొప్పుల శ్రీనివాస్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్ పాష గోపాలరావు మండే సతీష్ మాసిన శ్రీకాంత్ ప్రదీప్ రెడ్డి సతీష్ వివిధ నాయకులుపాల్గొన్నారు.

## అల్వాల్ గడ్డ అక్రమ నిర్మాణాలకు అడ్డ మారింది..?



**-చర్యలు తీసుకోకుండా అధికారులపైఒత్తిడి చేస్తున్న నాయకులు ఎవరు..?**

**మల్కాజిగిరి జిల్లా జూన్ 8 (మన వార్తా ప్రతినిధి:అంతోని)** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం133 డివిజన్. అల్వాల్ 134 డివిజన్. వెస్ట్ వెంకటాపురం135 డివిజన్.మూడు డివిజన్ లో అక్రమ నిర్మాణాలకు నిలువెత్తు నిదర్శనం "ఆల్వాల్ సర్కిల్"అధికారులకు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేస్తే పొంతన సమాధానాలు. కాసులు ఇస్తే "సై"కనుచూపులు కరువు పాలకవర్గాల పదవి కాలం గడిచిన తర్వాత కూడా రాజకీయ నేతల అండదండలతో అధికారుల జోరును కొనసాగిస్తున్నారు. అధికారులు ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళ్తున్నారు తెలియని పరిస్థితి. అధికారులు ఆడిందే ఆటగా పాడింది పాటగా కొనసాగిస్తున్నారు. అల్వాల్ లో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ తమ జేబులు నింపుకుంటున్నారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి అని అనుకుంటున్నారుఏమో.కాసుల కోసం వేట మొదలు పెట్టారు. అని ప్రతిపక్ష నాయకులు బీఆర్ఎస్. బిజెపి. గద్దర్ అభిమాన సంఘాలు బహిరంగగానే గుసగుసలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ లో ఇండ్ల మధ్యలో భారీ షెడ్లు. జి ప్లస్ త్రీ పెంట్ హౌస్ విత్ సెల్లార్. పర్మిషన్ లేని అపార్ట్మెంట్లు. ఎఫ్ టి ఎల్ జోన్ లోఅక్రమ కట్టడాలు. ప్రజాధనాన్ని పందికొక్కులు గా దోచుకుంటున్న .ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం కొనసాగిస్తున్నారు. దీనిపై అక్రమార్కులు అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాన్ని నిర్మిస్తున్నారు.అల్వాల్ డి సి.శ్రీనివాస్ రెడ్డి. టౌన్ ప్లానింగ్ అధికారులు సాంబయ్య.రాజేందర్ తో పలుమార్లు ఫిర్యాదులు చేసినా కూడా పట్టించుకునే వారే కరువయ్యారు ఏమైనా అంటే నోటీసులు ఇచ్చాము చర్యలు తీసుకుంటాము అని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశామని చెప్తున్నారు తప్ప అక్రమ నిర్మాణం పై చర్యలు కాదు కదా కనీసం కనుచూపు కూడా లేదు పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం అనడం తప్ప చర్యలు మాత్రం శూన్యం. అక్రమ నిర్మాణం పై వచ్చిన ఫిర్యాదులు విధితమే అని అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టాము కూకట్ పల్లి జోనల్ అధికారులు విచారణ చేస్తున్నారు అక్రమ నిర్మాణం చేపడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు వారిపై కఠిన పరమైన చర్యలు తప్పవని అన్నారు. ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణాలు తెలిసినా కూడా అధికారులు కాలయాపన చేస్తున్నారు అంటే అధికారుల పనితీరు ఎలా ఉందో స్పష్టం అవుతుంది.

## ప్రజా సమస్యలపై ఎమ్మార్వోకు వినతిపత్రం



**శంకరపట్నం,జూలై 08(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శంకరపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సోమవారం ఎమ్మార్వోకు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వెలమారెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ,, ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 సంవత్సరాల నిండిన మహిళలకు నెలకు 2500 చొప్పున ఇవ్వాలని ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడిచినా పెట్టుబడి సాయం అన్నదాతకు అందలేదు, వెంటనే రైతు భరోసా పథకం ద్వారా ఖరీఫ్ సీజన్ ఎకరానికి 7500 రైతు అకౌంట్లో వేయాలని,వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు అదేవిధంగా కౌలు రైతులకు 15000 రూపాయలు నేరుగా వారి అకౌంట్లో వేయాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు.త్రెలంగాణ ఏర్పడిన నాటినుండి నాటినుండి నేటి వరకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలకు రేషన్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను,డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వెల్మ రెడ్డి రాజిరెడ్డి,మండల నాయకులు ఇమ్మడి చక్రపాణి, ఖమ్మం విజయరాములు,ఏం యుగంధర్,పిట్టల తిరుపతి, రాచర్ల బుచ్చయ్య,ఐలయ్య, వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.